# లంగరు

పట్టాలపై బండి పరుగులు తీస్తుంది. తన పని తాను చేసుకు పోతూన్న దానికి వేరే ధ్యాసే లేదు. తనకు చాలా గుర్తు తాడేపల్లి గూడెం దాటిందంటే ఇరవై నిమిషాల్లో ఏలూరు స్టేషను వస్తుందని. గూడెం దాటిన సింహాద్రి ఎక్స్‌ప్రెస్ వేగాన్ని పుంజుకుంటుంటే దానితో సమంగా అతనిలోని ఆతృత కూడా వేగాన్ని అందుకుంటోంది. ఏలూరు వచ్చేస్తోంది దిగాలా...... మానాలా ! మానేస్తే ఏమవుతుంది. 'వద్దు' అని మనసు మారాం చేస్తోంది. 'పోనీ! దిగి తరువాత ట్రైన్‌కి వెళ్ళిపోతే పోలా!' ఊహలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆ రూటులో కొన్ని పదులసార్లు ప్రయాణించినా, ఏ స్టేషన్‌కీ లేని ప్రాముఖ్యత ఏలూరు అంటే మనోహరంలో కేవలం ఆ ఒక్క సందర్భంతో.. ఆ ఒక్క పరిచయంతో... మనోహరమైన క్షణం అది... యస్. మనోహరానికి అది ఎప్పుడూ మనోహరమే. ఆ ఊరిని ప్రేమించడం మొదలుపెట్టిన దగ్గర నుండి ఎప్పుడు రైలులో వెళుతున్నా ఏలూరు వచ్చిందంటే గుమ్మం దగ్గరకు వచ్చి నిలబడుతుంటాడు. మనోహరానికి చాలా గుర్తు. ఏలూరులో ఉన్నన్ని రైల్వేగేట్లు ఏ ఇతర పట్టణాల్లో లేవని. అందుకే ప్రతిసారీ వాటిని లెఖ్కపెట్టి ఆనందిస్తుంటాడు.

'పవర్ పేట వచ్చేసింది' అరటి పళ్ళ అబ్బాయి పిలుపునందు కొని కొంతమంది దిగిపోయారు.

వచ్చేది ఏలూరు...దిగాలా!వద్దా! సందిగ్ధం మనోహరంలో ఆలోచన పూర్తి కాకముందే పవర్ పేటలోని రైలు ఏలూరుకి రావడం అప్రయత్నంగా దిగిపోవడం జరిగిపోయింది. పెద్దగా పరిచయంలేని ఊరు.

ఊరులో నడక సాగిస్తున్నాడు. ఆ రోడ్లు ఎంతో ఆత్మీయంగా అన్పిస్తున్నాయి. అంతా ఆ అమ్మాయితో తిరిగిన చోటు, ఆ అమ్మాయి నివసించే ఊరు. బికాజ్ ఆఫ్ హెర్. అక్కడ ప్రతిదీ అద్భుతంగా అన్పిస్తోంది. ఉరుసు ఉత్సవం. అల్లాకు ప్రియమైన భక్తుడు 'వలి'ని ఆరాధించే పండుగ. వలిని పూజిస్తున్నప్పుడు, దర్గా దగ్గర ఛద్దర్ కప్పుతున్నప్పుడు మనోహరంలో చెదరని ముద్ర వేసింది ఆమె. కొబ్బరి కాయలు కొట్టి ప్రదక్షిణలు చేసినపుడు, గుర్రం మీద ఊరేగింపుగా తీసుకొచ్చిన 'గంధం' పంచినపుడు ఆ అమ్మాయిని చూసిన మనోహరం ఎంతో అనుభూతికి లోనయ్యాడు. కవాలి సెలబ్రేషన్స్ చేస్తున్నపుడు, ధబ్‌రూక్ పంచుతున్నప్పుడు అక్కడి వారందరి విశ్వాసాన్ని పొందగల్గింది ఆమె.

'హమారేగావ్ మే హజరత్ సయ్యబాజీకే ఉరుసుబహుత్ అచ్ఛాకరతే ఆప్ బీ ఆయియే! మా ఊరులో ఉరుసు ఉత్సవం బా-గా జరుగుతుంది. రారా!' క్లాస్‌మేట్ సిరాజ్ పిల్చినపుడు మొదటి సారి వాళ్ళ ఊరు వెళ్ళాడు. అదే ఏలూరు వెళ్ళాడు ఆనాడు.

అన్నగారితో వచ్చిన ఆ కుర్రాణ్ణి అనునయంగా చూసింది ఫాతిమా. చలాకీతనం అంతా తానే అయిన అమ్మాయి బాగా ఆకట్టుకొంది మనోహరాన్ని. అసలు ముస్లిం అమ్మాయిలు చాలా అందంగా ఉంటారు. కాని మిగిలిన వారి అందాల్ని తలదన్నేంత అందం కాదు ఆమెది. ఎనీ వే హి ఈజ్ నార్మల్. సమ్ వేర్ ఇట్ లయిస్, హి డోన్ట్‌నో హి హేజ్ సర్టెన్ ఛార్మ్, ఏలూరు వచ్చింది కేవలం ఫాతిమాను చూడ్డానికే.....! ఆ ఊహ మనోహరమైన పులకింతకు గురి చేసింది మనోహరాన్ని. తన కాళ్ళు తన ప్రమేయం లేకుండానే అటు వైపు నడచి ఆమె ఇంటి ముందు ఆగిపోయాయి. గుండె నిండా ఊపిరి పీల్చుకొని తలుపుతట్టాడు. తలుపులు తెరుచున్నాయి. ఎదురుగా సిరాజ్ తల్లి. క్రితం సారి ఉరుసు ఉత్సవంలో చూసిన సిరాజ్ స్నేహితుణ్ణి బాగానే గుర్తు పట్టింది ఆవిడ.

'మనోహర్ అందర్ ఆయియే'

సిరాజ్ కూడా వచ్చాడేమోనని ఆవిడ కళ్ళు వెతికినాయ్. కానీ కన్పించలేదు. తల్లి వెనకనే వచ్చింది ఫాతిమా.

చూసి నవ్వబోయాడు. కానీ మనసులో ఏదో బెరుకు.

'లోపలకు రండి' అన్నట్లుంది ఫాతీమా నవ్విన చిరునవ్వు. మనోహరం రావడం పెద్ద విశేషం కాదు. కాని సిరాజ్ లేకుండా రావడం విశేషంగా తోచింది ఆవిడకు.

'ఓ కిదర్ హై' అడిగింది లోపలికొచ్చిన మనోహరాన్ని.

'అదేమిటి సిరాజ్ రాలేదా! తనీ రోజు వస్తున్నానని నన్ను ఇక్కడ దిగమని చెప్పాడే!!'

'సిరాజ్ తుమారా ఫ్రెండ్ మనోహరం ఆప్ నే ఘర్‌కే ఆప్ కేలియే ఇంతిజార్ కర్తే

హై, తుమ్ అభీతక్ క్యా సహీ ఆయే!'

'ఓరేయ్ సిరాజ్ మీ ఫ్రెండ్ వచ్చాడు. నువ్వు వస్తావన్నావట రాలేదు' విషయం అర్ధంకాని ఆవిడ కొడుక్కి వెంటనే ఫోన్ చేసింది. ఫోన్ ఎత్తిన సిరాజ్ అవతలి వైపు నుండి చాలాసేపటి వరకు జవాబులేదు.

'వస్తానన్నావు...రాలేదన్నావేమిటి!' తల్లి అనే సరికి విషయం అర్ధమయి పోయింది సిరాజ్‌కి. సమ్‌థింగ్ గోయింగ్ రాంగ్.

'మనోహర్ ఆయా' నెమ్మదిగా అడిగాడు సిరాజ్.

అవునని చెప్పింది ఆవిడ.

'ఆఫీస్ మే థోడా కామ్ హై..... ఫోన్ మనోహరం కోదేదో!... మనూ...'

ఇవతల మనోహరం ముఖంలో ఒకింత సిగ్గు కనబడుతోంది.

'యస్ యు ఆర్ రైట్. డోన్ట్ టేక్ ఎనీ హేస్టీ స్టెప్!' నేను వస్తున్నాను.

ఒకింత కుదుట పడ్డాడు. మనోహరంకు తెచ్చిన కాఫీని ఇచ్చి తనూ కుర్చీ లాక్కొని కూర్చొంది ఫాతిమా! ఇల్లంతా ఒక్కసారి కలయజూశాడు. మధ్య తరగతి ముస్లింల ఇల్లు. ఎందుకో మొదటిసారి కన్నా రెండో సారి వచ్చినపుడు రెట్టింపు ఆనందాన్ని కలుగజేస్తోంది.

'వచ్చి మిమల్ని డిస్టబ్ చేశాను' కాఫీ సిప్ చేస్తూ అన్నాడు.

చిరునవ్వు సమాధానమయింది ఆమె నుండి. ఆ నవ్వులో ఎంతో మెచ్యూరిటీ కన్పిస్తోంది మనోహరానికి.

'రీజన్ చెప్పలేను... ఇది సిక్త్ సెన్స్ అనుకోండి.. సెవెన్త్ సెన్స్ అనుకోండి.. మీరు మరలా వస్తారనిపించింది. బహుశా అలా అనిపించడానికి కారణం మిమ్మల్ని మరలా చూడాలనుకోవడమేమో!' అంటున్న ఆమె గొంతులో తెలియని అత్మీయత ద్యోతకమవుతోంది.

'స్టేషనులో రైలు ఆగిన దాకా నేను అనుకోలేదు. టు బి ఆర్ నాట్ టుబి అనేదే మీ మాంస! అని దిగిపోయాను' చాలా సేపటి వరకు వాళ్ళ కబుర్లు ముందుకు సాగిపోయాయి. వారి సంభాషణల్లో కొంత ప్రియ భాషణ.. మరింత దగ్గరతనం ప్రస్ఫుటమవుతోంది. సాయంత్రం వచ్చిన సిరాజ్‌ను చూసి కొంచెం కుదుట పడ్డాడు మనోహరం.

'ఆర్ యు ఇంట్రస్టెడ్ విత్ ఫాతిమా!' పెరట్లోని అరటి చెట్టు దగ్గర వాటర్ ట్యాప్‌ని ఓపెన్ చేస్తూ అడిగాడు సిరాజ్. అవును ఇంట్రస్టెడే ట్యాప్‌లోని వాటరు ఉల్లాసంగా బయటకు చిమ్మటంతో ఆ చిందులు మనోహరం ముఖంమీద పడ్డాయి. ఆలోచనల కమ్మదనం చినుకుల చల్లదనంతో కలగలిసినట్లుంది.

'ఇంట్రెస్టా!' చెల్లెలి ముఖంలోకి కవ్వింపుగా చూస్తూ అన్నాడు. వచ్చినప్పటి నుండి ఫాతిమాను గమనిస్తూనే ఉన్నాడు సిరాజ్. తెలియని ఉత్సాహం.. అంతుచిక్కని సంతోషం.. భాషలేని ఆనందం ఆమెలో.. హమ్ తీస్తున్న వినిపించీ వినిపించని కూనిరాగం ఆగిపోయింది. ఎందుకో కళ్ళు బరువుగా వాలి పోయాయి. అన్న ఆట పట్టిస్తున్నాడని మిన్నకుండిపోయింది సిగ్గుల్ని సింగారించుకుంటూ! 'టెల్ మీ! ఇంట్రెస్టా!! ఒక నిమిషం ఆగి మళ్ళీ రెట్టించాడు. క్షణకాలం సిగ్గుల్ని చెరి పేసుకుంటూ పెదవి విప్పింది.

'ఇంట్రెస్టా అంటే... ఏమో!' కానీ అతన్ని గురించిన ఆలోచనలు మరొకసారి చూస్తే బాగుండు అనే ఫీలింగ్స్ ఆర్ దేర్ ఐయామ్ ఇన్ కన్ఫ్యూసిక్‌వే!! 'సీ మిష్టర్ మనోహరం.. ప్రేమ ఈజ్ ఎంటైర్లీ డిఫరెంట్ ఒన్. పెళ్ళంటే నా మతాన్ని, నా బంధువుల్ని మీరు కావలించు కోవడం. లేదా మీ మతాన్ని మీ బంధువుల్నీ నేను ఆదరించడం. నేనంటే ఇష్టం ఉండొచ్చు మీకు. నా మదర్ నా బ్రదర్ మీ యింటికి వస్తే అంతే ఎఫెక్షన్ చూపించగలరా! ఆఫ్ కోర్స్ నేనైనా అంతే. ఒక్క మాటలో చెప్పాలంటే నన్ను నేను తెలుసుకోలేకుండా వున్నాను'. మనోహరంలోకి సూటిగా చూస్తూ అంది.

'చూడు ఫాతీ! మాది నాలుగు సంవత్సరాల ఫ్రెండ్షిప్. మనో అంటే ఏమిటో నాకు తెలుసు. ఉరుసు పండక్కి మొదటిసారి ఎక్కడకు వచ్చిన తరువాత అతనిలోని మార్పు గ్రహించకపోలేదు. రీజనింగ్ ఇదీ అని చెప్పలేనుగాని మనిషికి మరో మనిషి మీద ఆకర్షణ అనేది ఒక్క ఫ్లాష్‌లా మెరిసి గ్రాద్యువల్‌గా ఎస్టాబ్లిష్ అవుతుంది. ప్రస్తుతం మనో ఆ ఫేజ్‌లో ఉన్నాడు. బట్ ఈజ్ ఎ నైస్ గయ్. ఇన్ కేస్ మీరిద్దరూ ఒకరికొకరు కావాలనుకుంటే నా హెల్ప్ ఎప్పుడూ మీకు ఉంటుంది. నువ్వు చాలా క్వశ్చన్స్ అడిగావు అతన్ని. అతను వాటి అన్నింటికి 'యస్' అని జవాబు చెప్పగలడు. కానీ అది నువ్వునమ్మవు. నీ మీద ఇష్టం అతన్ని అలా మాట్లాడించిందనే అనుకుంటావు. కానీ నీకన్నా వాడి గురించి నాకు ఎక్కువ తెల్సునేమో అనిపిస్తుంటుంది. మనోహరం అనాల్సిన 'యస్'ని నేనంటున్నాను... యస్. నేను సాయిబు అయినా నన్ను వాళ్లింట్లో ఎప్పుడూ వేరేగా చూడలేదు. వాళ్ళ వంటగదిలో సహ పంక్తి భోజనం చేశా...వాళ్ళ ప్రక్కల మీద పడుకున్నా. దెహావ్ ట్రీటెడ్ మి యాజ్ ఐ యామ్ దెయిర్ బోయ్. అతను నా క్లోజ్ ఫ్రెండ్'.

❖ ❖ ❖

వాతావరణం చలిగా ఉంది. స్టేషన్ నిశ్శబ్ధంగా ఉంది. టీ త్రాగుతూ అనౌన్స్‌మెంట్ వింటున్నాడు మనోహరం. గౌతమి ఎక్స్‌ప్రెస్ ఒకటో నెంబరు ప్లాట్‌ఫాం మీదకు వస్తుందన్న అనౌన్స్‌మెంట్ విన్పిస్తోంది. శరీరమంతా ఉద్వేగానికి లోనౌతుంది. దానికి చలి గాలిలోని ఉద్విగ్నం తోడవుతోంది. ప్రక్కనే ఉన్న ఒకరిద్దరు చలికి తట్టుకోలేక వణుకుతున్నారు. రగ్గు

కప్పుకున్నా ఆగని పరిస్థితి వారిది. మనోహరానికి ఏమీ అన్పించడం లేదు. ఊహలలోని మర్మం శరీరాన్ని వేడెక్కిస్తోంది. పరవశంతో పెదవులు చిన్నగా వణుకుతున్నాయి. సిరాజ్ ఇచ్చిన మెసేజ్ అంతరార్థం ఇంకా పూర్తిగా అర్థంకావడంలేదు మనోహరానికి. ఫాతిమా తన ఫ్రెండ్ మ్యారేజ్‌కి నిడదవోలు వస్తోంది. వెళ్ళి రిసీవ్ చేసుకోమంటాడు సిరాజ్. ఆమె వస్తోంది. తన దగ్గరకు రావడంలో ఉద్ధేశ్యం తెలియడంలేదు.

'మీకు శ్రమ ఇచ్చాను కదూ!' రైల్వే స్టేషను నుండి బయటకు వస్తూ అంది ఫాతిమా.

మంచి గంధంరంగు చుడీదార్‌లోని ఆమె పలుకులు సుగంధంలా గుబాళిస్తున్నాయి.

'దగ్గర వాళ్ళతోను ఇలానే అంటారా!'

'ఐయమ్ సారీ!' అన్న ఫాతిమా గొంతులో భావోద్వేగం తొణికిసలాడుతోంది. మా ఫ్రెండ్ మ్యారేజ్ మార్నింగ్ 10.30 ని.లకి కొంచెం రెస్ట్ తీసుకోవచ్చా! అంది ఫాతిమా.

'సరే' అని తన బెడ్ రూంలోని బెడ్‌ని సరిచేశాడు మనోహరం.

'జస్ట్ వెయిట్ చేయండి. ఆటోని తీసుకొస్తాను'. ఉదయాన్నే ఫంక్షన్ హాల్‌కి బయలుదేరబోతున్న ఆమెను ఉద్దేశించి అన్నాడు.

'వెహికల్ ఉంది కదా!' అంది వరండాలోని కవాసాకి స్కూటర్‌ని చూస్తూ...

'నా బండి మీద... అంత దగ్గరగానా!... గౌరవం కాదనుకుంటా!'

'ఆ యింటి మనిషిని నేను కోరుకొంటున్నాను'.

అతని కళ్ళు చిట్లిన ప్రత్తి కాయలయ్యాయి. విప్పారిన నేత్రాలతో విస్మయంగా చూశాడు.

'ఐ లవ్ యూ!' అంది ఆమె కళ్ళలోని 'ట్రస్ట్' మెరుపులా మెరిసింది.

తన చుట్టూ వసంతం అల్లుకున్న అనుభూతి మనోహరంలో ' కెన్‌వుయ్ సెలబ్రేట్ ఇట్'!

'అంటే' అంది అర్థంకాక

'కొన్ని తేదీలను డైరీలో గుర్తుంచుకోవాలి... కొన్ని గుండెల్లో దాచుకోవాలి. ఈ నవంబరు మూడో తారీఖు, ఉదయం తొమ్మిది గంటల పదిహేను నిమిషాల్ని గుండెల్లో దాచుకోవాలి'.

'...........'

ఒక్క చిన్న ముద్దు....ఓ బుల్లి కౌగిలింత' ఫాతిమాను దగ్గరగా పిలుస్తూ అడిగాడు.

అతనికి దూరంగా అడుగులు వేస్తూ గోడ అడ్డమై ఆగి కళ్ళు మూసుకొంది.

'ఫాతిమా! భయమా!' అన్నాడు గుసగుసలాడుతున్నట్లుగా.

'ఇష్టమైన మనిషి మాటను కాదనలేకపోవటం... ఇది ఒప్పు కాదనే ఓ భయం' ఫాతిమా అర్థమైంది మనోహరానికి.

'లేటవుతోంది వెళ్దామా!' కళ్ళను కప్పిన ఆమె చేతుల్ని తొలగిస్తూ అన్నాడు.

రెప్పలు విడి వడిగా కళ్ళు విప్పింది ఫాతిమా!

'చిన్న ముద్దు...బుల్లి కౌగిలింత అయిపోయాయా. అడుగు వెనక్కి వేశావ్!' అంది ఆశ్చర్యంగా.

'మన ప్రేమ ఊగిసలాటలతో మొదలుకాకూడదు'.

మనోహరం అర్థమయ్యాడు ఫాతిమాకి.

'మనూ' దగ్గిరగా జరిగి అతని పెదిమలను తన పెదిమలతో అద్ది మరింత దగ్గరయింది ఫాతిమా.

ఆ క్షణంలో నవంబరు మూడో తేదీ, ఉదయం తొమ్మిదింపావు గంటలు అతని గుండెలలో ప్రేమాక్షరాలతో లిఖింపబడినాయ్.

'ఇక్కడ ఆపావేమిటి!' కవాసాకిని జ్యూయలర్ షాపుముందు ఆపిన మనోహరాన్ని ఉద్దేశిస్తూ అంది. జవాబు చెప్పకుండా వెళుతున్న అతన్ని అనుసరించి షాపులోకి వెళ్ళింది. రకరకాల డిజైన్స్‌లో ఉన్న బ్రేసిలెట్స్ చూసి ఓ దాన్ని తీసి 'ఇది బాగుంది కదూ!' అన్నాడు.

'బాగుంది.. ఎవరికి' 'నాకే' ఆరువేలు బిల్లు పేచేశాడు.

'నీకన్నావు కదూ!' తన చేతికి తొడుగుతూన్న మనోహరంతో అంది ఫాతిమా.

'ఇప్పుడూ అదే అంటున్నా..నాకే'! చలించి అతన్నుంచి దూరంగా వెళ్ళి కప్ బోర్డులో ఉన్న అన్ని ఉంగరాల కన్నా 'ఓం' అని ఉన్న ఉంగరాన్ని ఇష్టపడింది ఫాతిమా!

'ఇట్స్ ఫర్ మి' అతని చేతికి తొడుగుతూ అంది. వెళ్ళేసరికి పెళ్లిలో మాంగల్య పూజ జరుగుతోంది.

"గౌరిదేవి బొట్టు ముఖానికి పెట్టుకొని ఏ కన్య అయితే తను కోరుకున్న వరుణ్ణి మనసులో తలచుకొని సూత్రాలని తన మెడకు తాకించుకుంటుందో ఆ వరునితో తప్పక ఆమెకు వివాహమవుతుంది" పంతులుగారు శాస్త్రాన్ని సవివరంగా చెబుతున్నారు.

ఏమనుకుందో నెమ్మదిగా కుర్చీలోంచి లేచింది ఫాతిమా.

అర్థంకాలేదు మనోహరానికి.

మండపం దగ్గరకు నడిచింది. గౌరీదేవి కుంకుమ ముఖానికి ధరిస్తున్న ఫాతిమా ఎంతో అపురూపమైన వస్తువుగా తోచింది అతనికి, పసుపు కుంకుమలతో అలంకరించబడ్డ సూత్రాలను తన మెడకు అలంకరించుకొంది ఫాతిమా! బరువుగా వాలిన ఆమెనేత్రాలు ఉత్సాహాన్ని సంతరించుకుంటున్నాయ్ ఆ కనుదోయిలో మనోహరం రూపు లీలగా కదలాడుతోంది. పెళ్ళి వేడుకలు ఘనంగా జరిగాయి. మీల్స్ సెక్షన్ మొదలైంది. విజిటేరియన్ సెక్షన్ వైపుకు కదులుతున్న మనోహరాన్ని చూసి తృప్తిగా నవ్వుకొని తానుమటుకు నాన్‌వెజ్ ఐటమ్స్ వైపు నడిచింది ఫాతిమా!.

'మనం ఓ అడుగు ముందుకు వేయగల్గడం సంతృప్తిగానే ఉంది నాకు. సిరాజ్ కన్నా పెద్ద వాళ్ళు మా అన్నలు ఇద్దరు. వ్యవసాయం చేసుకొని జీవిస్తుంటారు. వాళ్ళ రక్తంలో మత ఛాందసవాదం అణువణువునా జీర్ణించుకుపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే మూర్ఖులు. వాళ్ళ ఆ ఏరగెన్సీతో మా ఫ్యామిలీలో ఇటువంటి సమస్యే ఒకటి. గతంలో వచ్చినపుడు ఎదుటివారి రక్తాన్ని కళ్ళచూడటాన్కి కూడా వెనకాడలేదు వాళ్ళు. చిన్నగా నవ్వాడు మనోహరం.

'విషయం అంత తేలిగ్గా తీసుకుంటావేమిటి!' అంది ఫాతిమా.

'రూపంలో మార్పులున్నా సమస్య ప్రతిచోటా ఉంది. మాది సనాతన సాంప్రదాయ కుటుంబం. నాన్న హిందూ ధర్మానికి ప్రాణాలిచ్చే వ్యక్తి. పరాయి మతస్తురాలు కోడలిగా వస్తే సహించలేని తత్వం ఆయనది. కులవ్యవస్థ ఆలంబనతోనే ఆనాడు మా అక్కయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళు చేశాడు'.

'ఇంత చిన్న విషయం చెప్పడానికి ఇంత సఫర్ అవ్వాలా! మీ అక్కయ్యలు ఒప్పుకుంటే నాకు అభ్యంతరం ఏమీ లేదు!' తన మనసులోని మాట విని అంత ఎత్తు ఎగిరి పడతాడనుకున్న తండ్రి ఇచ్చిన సమాధానం నమ్మశక్యం కాలేదు మొదట్లో. నిరంతరం నిప్పును కడిగే ఆయనలో కొత్త మనిషిని చూస్తున్నాడు మనోహరం.

'ప్రొసీడ్!' అక్కయ్యలు, బావలు ఆనందంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మరింత ఆనందాన్ని కలుగజేస్తోంది. అదంతా మనోహరం మీద వాళ్ళకున్న నమ్మకం అయి ఉండొచ్చు.

సిరాజ్ తల్లిని కన్విన్స్ చేసేలా ఉంది. తల్లి తద్వారా ఆమె అన్నల అంతరంగాలలో వారి పెళ్ళిపట్ల సానుకూల ధోరణి కన్పిస్తోంది. కాలాను గుణంగా మనుషులలో సంస్కారం పెరుగుతోంది. బోల్డ్‌మైండ్, ఓపెన్ హార్ట్ దృక్పథం కనిపిస్తోంది. అవిద్య ఛాందస వాదం సంకుచిత ధోరణిల తుప్పును వదిలించుకొని విద్యావైజ్ఞానికతలను సంతరించుకొని శాస్త్రీయత ఆలంబనగా సెక్యులరిజం పరమావధిగా ముందుకు సాగిపోతున్న కాలచక్రం పెద్దవారి

మనసుల్ని సులువుగానే కన్విన్స్ చేయగల్గింది.

మనోహరం ఫాతిమాలిద్దరూ సంతోషంగా ఉండటం కోసం ప్రేమ అనే లంగరు వేసుకున్నారు. పటిష్టమైన బంధంగా ఏర్పడటానికి పెళ్ళి వైపు మొగ్గు చూపారు.

కొడుకు చేతినందుకొని వచ్చిన కొత్త కోడలు ఇచ్చిన కాఫీ కప్పును అందుకున్నాడు ఆయన. అలా తీసుకోవడంలో ఆమె పట్ల తరగని అభిమానం, వాత్సల్యం వ్యక్తమవుతున్నాయి.

✿

(సుప్రభాతం వారపత్రికలో ప్రచురితం)